19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 20 ఆగస్టు 2025


# కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ పై సమీక్ష సమావేశం

- కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్
- పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,19 :** కోరుట్ల లోని మున్సిపల్ కార్యాలయంలో మెట్ పల్లి, కోరుట్ల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.పలు అంశాలపై చర్చలు జరిపారు ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణలలో రోడ్లు మరియు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని..ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూసుకోవాలని కోరారు. అయిలపూర్ రోడ్డు పూర్తిగా పాడయిందని రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని కొన్ని చోట్ల నీరు సరిగ్గా రావట్లేదని తెలిపారు.అమృత్ సర్ పనులు ఎక్కడి వరకు వచ్చాయని త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. రానున్న వినయకచవితి సందర్భంగా పట్టణాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని తెలిపారు.ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి,కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎలక్ట్రిసిటీ డీఈ మధుసూదన్, ఏ.డి లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరత..కేంద్రందే బాధ్యత..!

- నాలుగు వంతెనల నిర్మాణం...నాకు సంతృప్తినిచ్చింది..!
- బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించా
- పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 19:** రామగుండం ఎరువుల కర్మాగారంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావడంతో యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్రందే బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాయికల్ మండలంలోని బోర్నపల్లి బ్రిడ్జి వద్ద గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం నుండి ఉత్పత్తి -2లో

# రేషన్ కార్డులు సన్నబియ్యం పంపిణీతో పేదలకు భరోసా





- ధర్మారం మండలంలో కళ్యాణ లక్ష్మీ, సీఎం సహాయ నిది చెక్కుల పంపిణీ
- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 19 :** రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరంగా పేదలకు నూతనరేషన్ కార్డులు మంజూరి చేయడంతోపాటు పేదలకు సన్నబియ్యం అందిస్తూ భరోసా కల్పిస్తుందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు.ధర్మపురి నియోజక వర్గం ధర్మారంమండలకేంద్రంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.41,63,500 లక్షల విలువగల 121మందికి సీఎం సహాయనిది చెక్కులను, 23,02,668 విలువ గల,23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల ను లబ్ధిదారులకు మంత్రి అడ్లూరి అందజేశారు.గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులను అందజేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంగా అందవలసిన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ భరోసా కల్పిస్తుందన్నారు. మహిళలకు సురక్షితంగా, ఆర్థికంగా మద్దతివ్వడానికే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు, ఆరోగ్య సమస్య లతో బాధపడుతున్న పేదలకు ఆర్థికంగా అండగా నిలవడానికి ప్రభుత్వ సీఎం సహాయనిదితో సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు. రైతుల కోసం రైతు బంధుఅమలుచేస్తున్న విషయం మంత్రి గుర్తుచేశారు. సాగుపై పెట్టుబడులు పెరగడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని, కౌలు రైతులకు కూడా మద్దతు గా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.రుణాలను మాఫీ చేస్తూ రైతులకున్న భారాన్ని తగ్గించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,అధికారులు,లబ్ధిదారు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలల పై మక్కువ!

- ప్రాథమిక పాఠశాలలపై వివక్షా
- లోపభూయిష్టంగా ప్రభుత్వ నిబంధనలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,ఆగస్ట్ 19 :** ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించి విద్యార్థుల భవితవ్యానికి గట్టి పునాది వేయాల్సిన ప్రభుత్వం ఆదిలోనే హంసపాదు అన్నట్లు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ కేవలం ఉన్నత పాఠశాలలకు మాత్రమే ప్రాముఖ్యత నివ్వడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బడిబాట కార్య క్రమం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రాథమిక స్థాయి నుండే ఉపాధ్యాయులతో పాటు అన్ని హంగులు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని విద్యార్థుల తల్లితండ్రులకు నచ్చజెప్పడంతో ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలు వదిలి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. దీంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కానీ దీనికి అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్య తో పాటు మౌళిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం మాత్రం ప్రాథమిక విద్యా పునాదులపై నీళ్లు చళ్ళుతుంది. దీంతో బడి బాటలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన హామీని నిలబెట్టు కోలేని పరిస్థితిలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఈ పరిస్థితి కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఇలా చాలా వరకు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, -2లో

## ఉర్దూ భాషా అభివృద్ధికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

### -రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 19 :** ఉర్దూ భాషా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మై నారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.మంగళ వారం జరిగిన తెలంగాణ విద్యా పరిషత్ భవన్‌లో "బెస్ట్ ఉర్దూ టీచర్స్ అవార్డ్స్" కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 173 మంది ఉత్తమ ఉర్దూ ఉపాధ్యా యులకు అవార్డులను ప్రధానం చేశారు. ఉర్దూ భాష తెలంగాణ సంస్కృతిలో ఒక అవిభాజ్య భాగమని, భాషా సౌభ్రాతృత్వా నికి ఇది వంతెనగానిలుస్తుందని పేర్కొన్నారు.భవిష్యత్తు తరాల కు ఉర్దూ భాషా వారసత్వాన్ని అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన అభినందించారు.భాషా సాహిత్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంద ని మంత్రిఅడ్లూరిహామీఇచ్చారు.కార్యక్రమం లో ఉర్దూ అకాడమీ అధ్యక్షుడు తాహిర్ బిన్ ఆమ్దన్, వక్ఫ్ చైర్మన్ హాజమతుల్లా, మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, ఉర్దూఅకాడమీ డైరెక్టర్ సజ్జాద్ అలీ, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎ. మాజిద్,టిఎం ఆర్ఈఐఎస్ అధ్యక్షుడు ఫహీం ఖురేషీ, -2లో

## జడ్పీ పాఠశాలలో టిఎల్ఎం మేళ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 19 :** గొల్లపల్లి మండల పరిధిలో జిల్లా పరిషత్ హైస్కూల్లో టిఎల్ఎం మేళాను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన ప్రదర్శనలను అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, కే.రాము,మండల తహశీల్దార్ మాజిద్ మమ్మద్, రామ్ రెడ్డి, మండల విద్యాధికారి,చెరుకు రాజన్న, మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మొగిలి రవి, మహేష్, సురేష్,శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గంగారెడ్డి,వనిత,రమేష్, పూర్ణచందర్,మంజుల,సుజాత,శిరీష,మురళి, గంగరాజం,గంగారెడ్డి, వెంకటేష్, మరియు మండల స్థాయిలో ఉన్న అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్లో పోషణ కింద రాయించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 19 :** వయోవృద్ధులైన తల్లిదండ్రులు తమ ఆస్తులకు సంబంధించిన విషయాల్లో తమ పిల్లలకు గిఫ్ట్ డీడ్ తదితర రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడు దస్తావేజుల్లో పోషణ కింద అని రాయిస్తే మంచిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,న్యాయవాది హరి అశోక్ కుమార్ సూచించారు. ఆయన మంగళవారం సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తల్లిదండ్రులను మాయ మాటలతో మోసపుచ్చి వారి పట్టా భూములను పిల్లలు తమ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించుకొని ఆ తర్వాత వారి పోషణ చూసుకోవడం లేదనే ఫిర్యాదులు తమ సంఘానికి,జిల్లా కలెక్టర్లకు,ఆర్డీవోలకు వస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఆస్తులకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు లో నీవు నా పోషణ,సంరక్షణ తదితర బాధ్యతల పట్ల శ్రద్ధ వహించగలవని ఆశిస్తు...అలా చేయని పక్షంలో నా ఆస్తిని ఎప్పుడైనా తిరిగి తీసుకోగలను అనే షరతుతో రాయిస్తే మంచిదని హరి అశోక్ కుమార్ వయోవృద్ధులైన తల్లిదండ్రుల సమాచారం కోసం సూచించారు.

## గోదావరి దిగువ ప్రాంతంవారు అప్రమత్తంగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** ఎల్లంపల్లి ప్రాజెక్టు గోదావరి దిగువ ప్రాంతం వారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ ప్రజలకు తెలియజేశారు. అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసినందుకు లోతట్టు ప్రాంతాలకు భారీ ఎత్తున వరద నీరు వెళ్లడం జరుగుతుంది. ఎల్లంపల్లి పైన గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కడెం ప్రాజెక్టు ద్వారా ఎక్కువ ప్రాంతాల నుండి వస్తున్న భారీ వరద నీటిని శ్రీపాద ఎల్లంపల్లి వరద గేట్ల ద్వారా గోదారిలోకి విడిచి పెడుతున్నారు. కావున ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమంతగా ఉండాలని అలాగే పశువుల కాపర్లు గొర్ల కాపర్లు చేపలు పట్టేవారు రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

## పీహెచ్డీ పట్టా అందుకున్న వేముల రమేష్




**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 19 :** ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డీ పూర్తి చేసిన వేముల.రమేష్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ డాక్టర్.వి.నారాయణన్ చేతుల మీదుగా పిహెచ్డి పట్టా అందుకున్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పిహెచ్డి పూర్తి చేసిన వేముల రమేష్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ డాక్టర్.వి.నారాయణన్ లు పిహెచ్డి పట్టా అందించారు. వేముల రమేష్ మాట్లాడు తూ తను ఈ పట్టా అందుకునేందుకు సహకరించిన గైడ్ డాక్టర్.జీ. శ్రీనివాస్ రావు,తనకు సపోర్ట్‌గా నిలిచిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉన్నత పాఠశాలల పై మక్కువ!

**మొదటి పేజీ తరువాయి...**అదే ప్రాథమిక పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నా తక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. దీనికి ముఖ్య కారణం ప్రభుత్వ నిబంధనల్లో ఉన్న లోపం ఒకపక్క, మరోపక్క సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కూడా తోడైంది. ఓ ఉన్నత పాఠశాలలో కేవలం 9 మంది విద్యార్థులుంటే 8 మంది ఉపాధ్యాయులు, అదే ఓ ప్రాథమిక పాఠశాల లో 30 మంది విద్యార్థులుంటే కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేయడం ఎంత వరకు సమంజసం. ఇలాంటి పరిస్థితిని " ప్రాథమిక విద్య మట్టి గోడలపై కాంక్రీట్ కప్పు (స్లాబ్)" వేసిన చందంగా ఉందంటూ పలువురు నిట్టూరుస్తున్నారు.

గొడ్డలి పెట్టులా నిబంధనలు

2025-26 విద్యాసంవత్సరానికి విద్యాశాఖ విడుదల చేసిన ప్రాథమిక,ప్రాథమికోన్నత 1- 5 తరగతుల వరకు పాఠశాలల్లో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి

- 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు,
- 11-60 మందికి ఇద్దరు,
- 61నుండి 90 వరకు ముగ్గురు,
- 91నుండి 120 వరకు నలుగురు,
- 121నుండి 150 వరకు ఐదుగురు,
- 151నుండి 200 వరకు ఆరుగురు,
- 201 నుండి అంతకన్నా ఎక్కువ ఉంటే 40 మంది విద్యార్థులకు ఒక ఉపా ధ్యాయుడు ఉండాలి.
- ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతులకు 1 నుండి 20 మంది విద్యార్థుల కు ఇద్దరు, టీచర్లు లాంగ్వేజ్, నాన్ లాంగ్వేజ్ ఉపాధ్యాయులు, 21కంటే ఎక్కువ ఉంటే నలుగురు సబ్జెక్టు టీచర్స్.
- ఉన్నత పాఠశాలలో 1 నుండి 220 వరకు ఏడుగురు టీచర్లు సబ్జెక్టుకు ఒకరు నిబంధనల ప్రకారం ఉండాలి.

దీని ప్రకారం మిగులు ఉపాధ్యాయులు ఉన్నట్ల యితే జూనియర్ ను మిగులుగా తీసుకొని ప్రాధాన్యత క్రమంలో మొదట గ్రామ పంచాయితీ(హాబిటేషన్), పాఠశాల సముదాయ పరిధి, మండల స్థాయిలో అవసరాన్ని బట్టి సర్దుబాటు చేయాలి. ఆ మండలంలో కూడ అవసరం లేకుంటే, పొరుగు మండలాలకు సర్దుబాటు చేస్తారు. అక్కడ కూడా అవసరం లేకుంటే జిల్లాలోఎక్కడైనా తాత్కాలిక ప్రాతిపదికన సర్దుబాటు చేస్తారు.

కాని 60 మంది ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, అదే 60 మంది ఉన్న హైస్కూల్లో 7 గురు టీచర్స్ తోపాటు, పిఈటి, పీజీ హెచెమ్ లు ఉంటారు. పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఎంత కష్టమో అదే ఒకటో తరగతి విద్యార్థికి కూడా పరీక్ష అంతే కష్టంగాఉంటుంది. అయినప్పుడు ఈ వివక్ష ఎందుకు.

నీరు గారుతున్న ప్రాథమిక విద్య

బడి బాటలో తల్లిదండ్రులను కలిసినప్పుడు పాఠశాలలో కేవలం ఇద్దరే టీచర్లు ఉన్నారని, తమ పిల్లలను ఎలా పంపించమంటా రని ప్రశ్నిస్తున్న సంఘటనలు లేకపోలేదు. ఇలాంటి పరిస్థితిలో ప్రైవేట్ కు దీటుగా విద్యాబోధన చేసేదేలా. కేవలం ప్రాథమిక విద్యకే విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి ఎందుకు, యు పి ఎస్,హైస్కూల్ లకు ఎందుకు ఉండవు. పునాది బలంగా ఉండాల్సిన ప్రాథమిక విద్యపై ఎందుకు ఈవివక్ష, దీనిపై ఉపాధ్యాయ సంఘాలు, పాఠశాలలు పర్యవేక్షించే అధికారులు, మేధావివర్గం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ప్రాథమిక, ఉన్నత విద్య మధ్య వ్యత్యాసం ,వివక్షత లేకుండా ఉన్నత విద్యతోపాటు, ప్రాథమిక విద్యకు సమానమైన ప్రాధాన్యతను ఇచ్చే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 54 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలపై ముఖ్య అధికారులతో సమావేశం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19.:** సెప్టెంబర్ 10,11 తేదిలలో రెస్క్యూ స్టేషన్ 8 ఇంక్లైన్ కాలనీ నందు నిర్వహించనున్న 54 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటిల నిర్వహణ పై కన్ఫెరెన్స్ హాల్ నందు జనరల్ మేనేజర్ రక్షణ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ ఏరియా ముఖ్య అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య , జీఎం ఏఎల్పి కె.నాగేశ్వర రావ్ , జనరల్ మేనేజర్ రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి మరియు జీఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.మధుసూదన్ పాల్గొని మైన్స్ రెస్క్యూ పోటిల ఏర్పాట్ల పై వర్క్ అలకేషన్ ను తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా 8 టీములు పాల్గొంటాయని, ఆర్జీ-1 ఒక టీము, ఆర్జీ-2,3 మరియు ఎఎల్పి కలిసి ఒక టీము, శ్రీరాంపూర్ ఒక టీము, బెల్లంపల్లి మరియు మందమర్రి ఒక టీము మరియు భూపాలపల్లి ఒక టీము, కొత్తగూడెం, ఎల్లందు మరియు మణుగూరు ఒక టీము గా పాల్గొంటాయని, అలాగే సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసిన 2 మహిళా టిములు ఇందులో పాల్గొననున్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేసి 2 పురుషుల టిములు మరియు ఒక మహిళా టిము ను నవంబర్ లో నాగ్ పూర్ లో జరుగు జాతీయా స్థాయి రెస్క్యూ పోటిలలో పాల్గొంటారని వారు తెలిపారు. మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో పోటిల ఆహ్వానితులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులకు జీఎం రక్షణ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ తగు సూచనలు చేశారు. ఈ సమావేశములో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం నిమ్ హుస్సైనీ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఎస్ఇ పర్చేజ్ పండరినాద్, డివైపిఎం వేణుగోపాల్, పర్యావరణ అధికారి వేణు కుమార్, ఐటి మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత..కేంద్రందే బాధ్యత..!

అయ్యే యూరియా 90శాతం తెలంగాణ రైతాంగానికి కేటాయించకపోవడం కేంద్ర మంత్రులు,బిజెపి ఎంపీల బాధ్యత రాహిత్యమని మండిపడ్డారు. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల మధ్య వాణిజ్య వ్యాపార, రవాణా సౌకర్యార్థం కడెం,రాయికల్ మండలాల మధ్యలో బోర్నపల్లి బ్రిడ్జి,కమ్మనూరు, కలమడుగు మధ్య బ్రిడ్జి నిర్మాణం, మల్లాపూర్ మండల్ బాదనకుర్తి బ్రిడ్జి,నిజాంబాద్ జిల్లా మోర్తాడ్ మండలం గుమ్మిరియాల గోదావరి నదిపై ఈ నాలుగు వంతెనల నిర్మాణంలో నాకు భాగస్వామ్యం ఉండడం నా జీవితంలో అత్యంత తృప్తినిచ్చిన అంశమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి, కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,చింతలపెల్లి గంగారెడ్డి, బత్తిని నాగరాజు, నరసింహారెడ్డి,ఏలేటి రాజేందర్,రాజీవ్,జలపతి రెడ్డి, ఉప్పు లక్ష్మణ్, రాజారెడ్డి,మసుద్,శివ,రాజేష్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ భాషా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటి పేజీ తరువాయి...** మైనారిటీ కార్యదర్శి షఫీఉల్లా తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందిం చారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు ఉర్దూ భాషా అభివృద్ధికోసం కృషి చేస్తామని స్పష్టం చేస్తూ మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపారు.

## గణపతివిగ్రహాన్ని తీసుకువస్తుండగా విషాదం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 19 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వినాయక నవరాత్రులు నిర్వహించేందుకు సిరిసిల్ల కు చెందిన కొందరు యువకులు నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుండి 18 ఫీట్ల వినాయక విగ్రహాన్ని తీసుకొని వస్తుండగా కామారెడ్డి సమీపంలో 11 కేవి విద్యుత్ తీగలు తగిలి ఒక యువకుడు అక్కడి కక్కడే దుర్మరణం చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ యువకుడిని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ చెందిన కొందరు యువకులు ఈ ఏడాది అతి పెద్దగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు నిర్ణయించి పేర్ కిట్ లో 18 ఫీట్ల వినాయక విగ్రహాన్ని కొనుగోలు చేసుకొని ట్రాలీ వాహనం పై సిరిసిల్లకు తరలిస్తుండగా పాల్వంచ మండలం ఆరేపల్లి శివారులో 11 కేవీ కేబుల్ తగిలి లక్ష్మీనారాయణ (19) అనే యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.

# ఇబ్రహీంపట్నం మండల స్థాయి టిఎల్ఎం మేళ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో మంగళవారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మండలస్థాయి ఎఫ్.ఎల్.ఎన్ బోధనాభ్యసన సామాగ్రి మేళాను మండల విద్యాధికారి బండారి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రదర్శనలో 81 బోధన అభ్యసన సామాగ్రి నీ మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రదర్శించడం జరిగినది.ప్రదర్శనలో మండల విద్యాధి కారి మధు మాట్లాడుతూ విద్యార్థుల్లో జ్ఞానాన్ని సమర్థవంతంగా, అర్థవంతంగా అభివృద్ధి చేయడానికి, ఆచరణాత్మకం గా అభ్యాసాన్ని ఆసక్తికరంగా చేస్తూ, భాషా సామర్థ్యాలను గణిత సామర్థ్యాలను పెంచేదిగా ఉండేలా, విద్యార్థులు స్వీయ అనుభవం చేస్తూ, స్వతహాగ తాకుతూ, క్రీడా పద్ధతికి అనువుగా ఉండేలా బోధనా అభ్యసన సామాగ్రి ఉంది అని ఉపాధ్యాయులు ఎంతో సృజనాత్మకతతో విద్యార్థులలో ఆలోచన రేకెత్తించే విధంగా పరికరాలు తయారు చేశారని తెలియజేశారు .ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా కోదండపాణి జిహెచ్ఎం,నాగరాజు, కవిత స్కూల్ అసిస్టెంట్లు వ్యవహరించారు.మొత్తంగా 81 టీఎల్ఎంలు ప్రదర్శించగా అందులో నుండి 10 ఉత్తమ టీఎల్ఎంలను జిల్లాకు ఎంపిక చేయడం జరిగింది. ఈ మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయుల్ని ఎంఈఓ మధు అభినందించారు.ఇలాగే జిల్లా స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది కార్తీక్, అశోక్, విజయ్, సిఆర్పిలు రవీందర్, రాజేందర్, శివరాం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా వచ్చింది తక్కువే...

**-మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి,ఆగస్ట్ 19 :** పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వానా కాలం పంటల సాగుకు సరిపడా రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయకపోవడంతో కొరత ఏర్ప డింది. దీంతో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు.వానాకాలం లో 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివ రకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి వచ్చింది. అంటే నిర్ణీత కోటాలో సగం యూరియా మాత్రమే రాష్ట్రానికి చేరింది.దీంతో రైతులకు సరిపడా యూరియా అందడం లేదు.రాష్ట్ర అవసరాలు, కేటాయింపు లకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్రానికి పలుమార్లు లేఖలు రాశారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేంద్ర మంత్రి జేపీ నడ్డా కి విజ్ఞప్తి చేశారు. కానీ, కేంద్రం నుంచి ఆశించిన మేరకు యూరియా రావడంలేదు అని తెలిపారూ. సరిపడ యూరియా పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, సమీర్ సర్కార్,కోట మహేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎల్ఎంతో అర్థవంతమైన బోధన



**-ఏం పి డి ఓ పత్తి రవీందర్**
**-ఘనంగా మండల స్థాయి టి ఎల్ ఎం మేళా**

**చురకలు విలేఖరి,ధర్మపురి, ఆగస్టు, 19 :** పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో "మండల ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాల ల టి ఎల్ ఎం మేళా" ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు గారి చేతులమీదుగా ప్రారంభం జరిగినది 168 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపాధ్యాయులు ప్రదర్శిం చారు.ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ధర్మపురి ఏం పి డి ఓ పత్తి రవీందర్ గారు,మండల విద్యాధికారి సీతా లక్ష్మీ గారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభాస్యన సామగ్రి ఉపయోగిం చడం ద్వారా విద్యార్థులకు అర్థవంతం గా బోధన అందుతుంది అని అన్నారు. వంద యాభై కి పైగా టీ ఎల్ ఎం తో ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయం అని, అనంతరం ఉపాధ్యాయుల ప్రదర్శనలలో ప్రతిభ చాటిన పది మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ మరియు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, మధుకర్ రెడ్డి,సి ఆర్ పి లు సత్యనారాయణ, శ్రీనివాస్, రాజ్ కుమార్ ,లక్ష్మీ,శోభ మరియు మండలం లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ప్రభుత్వపరంగా అండగా ఉంటాం



**-టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 19 :** వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కోరుట్ల పట్టణంలోని 19 వార్డులో అకాల వర్షాలకు కూలిపోయిన ఇండ్లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తో కలిసి మంగళవారం రోజున సందర్శించారు.అనంతరం బాధిత కుటుంబాలతో జువ్వాడి కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే తక్షణ సహాయాన్ని అందజేసేలా కృషి చేస్తానని, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని కుటుంబానికి భరోసా ఇచ్చారు.పట్టణంలోని 2 వార్డ్ హాజీపురలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క భవన మెట్లను పరిశీలించారు.కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌నీ తక్షణమే చర్యలు తీసుకొని శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క మెట్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,19 వార్డ్ మాజీ కౌన్సిలర్ నయీం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,2వ వార్డ్ ఇంచార్జి ముజ్జూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వసీం, అయ్యుబ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ మా యొక్క విజ్ఞప్తి

**-ప్లాస్టిక్ బాటిల్స్‌ను కాలువలలో వెయ్యకండి**
**-మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 19 :** మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను,వర్షపు నీరు వెళ్లే ప్రవాహక ప్రాంతాలను పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ 7,18,20,22వ వార్డులలోమెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను పరిశీలించడం జరిగిందని 18వ వార్డులో మ్యానువల్స్ తెరిపించి మురికి కాలువలు తీయించడం జరిగిందని తెలిపినారు వర్షపు నీరు ప్రవహించే కాలువలను పరిశీలించడం జరిగిందని తెలిపినారు పట్టణ ప్రజలు మెయిన్ డ్రైనేజీలో కొంతమంది వాడి పారేసిన ప్లాస్టిక్ బాటిల్స్ ను మురికి కాలువలలో వేయడం వలన మురికి నీరు ఆగిపోయి మురికి నీరు నిండి రోడ్లపైకి వస్తున్నది ఆ మురికి నీరు తీయటానికి పారిశుధ్య సిబ్బంది మ్యానువల్స్ లో దిగి మురికి నీరు తీయాల్సి వస్తున్నది ప్రజలు ఆలోచించి వాడి పారేసిన ప్లాస్టిక్ బాటిల్స్ ను కాలువలలో వేయకుండా మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని కోరినారు మ్యానువల్స్ లోపల దిగి తీసిన పారిశుద్ధ్య సిబ్బంది అయినా మోహన్ ను ఆ కాలనీవాసులు శాలువాతో సన్మానించారు.ఈరోజు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని వార్డు ఆఫీసర్లు శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి ప్రజలను ఖాళీ చేయించాలని కమిషనర్ ఆదేశించారు.కమిషనర్. మోహన్,శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పాల్గొన్నారు.

# "గంగనాల"కు జలకళ

**-ప్రాజెక్టు ఎస్సారెస్పీ నీరు చేరడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (19) :** గోదావరి నది కీ ఎగువన ఎస్సారెస్పీ నుండి భారిగ వరదనీరు రావటం తో గంగనాల అయకట్టు జలకళ సంచరించుకుంది.మంగళవారం గోదావరి నదిజగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని కోమటీకోండాపుర్, ఎర్దండి, ములరాంపుర్ నుండి బారిన వరదనీరు వేములకుర్తి గంగనాల అయకట్టు కు భారిన వరదనీరు తో కళకళలాడుతూ ఉంది. 9 గ్రామలలోని గంగనాల అయకట్టు 4 వేల ఎకరాల సాగు సానుకూలంగా మిరింది.గోదావరి జలాలతో బీడు భూముల ను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం1959లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు, 2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి)ని నిర్మించారు.ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తి, యామపుర్, ఫకిర్ కోండపుర్,మల్లపుర్ మండలం లోనీ నడీకుట,మెగిలిపెట్, ఓబులపుర్,సంగెం శ్రీరాం పుర్,దామరాస్ పెళ్ళి,వాల్గోండ అయకట్టుకు నిరు అందు తోంది దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయభూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంతరం నిండుకుండలా తొణికిస లాడుతూ ఆయ కట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టుప్రసిద్ధిగాంచింది. ప్రస్తుతంవర్షపాతం ఎక్కువ గానమోదు కావటం తో ఎగువ న దాదాపు 3 లక్షల క్యు సెకుల నిటీనీ గోదావరి నదికీ నీరు వదలటం తో నదితిరనీకీ బారిగ నిరు వచ్చింది.నిరు స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నిరు పొయి గోదావరీ నదిలోకీ చేరుతుంది. గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపిస్తుంది. ఖరీఫ్ ,రభి సాగుకు పంటలు పండేలా నిరు రావటం తో రైతులు అనదోత్సవంలో మునిగారు.గంగనాల అయాకట్టు ను సందర్శన కోసం అయా గ్రామల ప్రజలు విక్షించి,తమ చాయచిత్రలను స్వికరిస్తున్నారు.



# సిద్ధాంతాల సమరం, సంఖ్యల గణితం....

**-ఉపరాష్ట్రపతి ఎన్నిక 2025 :**
**-దక్షిణాదే కేంద్రం**
**-ఉపరాష్ట్రపతి ఎన్నికలో కొత్త సమీకరణాలు**
**-కుడి-ఎడమ భావజాలాల మధ్య కొత్త సమరం**
**-ఉపరాష్ట్రపతి ఎన్నిక నేపథ్యం**





**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్....9440595494**

భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక 2025 వేదిక సిద్ధమైంది. పాలక కూటమి ఎన్డీయే తరపున మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు సి.పి. రాధాకృష్ణన్‌ను అభ్యర్థిగా ప్రకటించగా, ప్రతిపక్ష ఇండియా బ్లాక్ మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి,గోవా తొలి లోకా యుక్తగా పనిచేసిన బి.సుదర్శన్ రెడ్డిని పోటీలోకి దించింది.ఇది కేవలం వ్యక్తుల మధ్య పోటీ మాత్రమే కాదు,రాజ్యాంగ విలువలు,రాజకీయ సిద్ధాంతాలు, ప్రాంతీయ ప్రతినిధిత్వం అనే అనేక అంశాలను ప్రతిబింబించే సమరముగా మారింది.ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ రాజీనామా అనంతరం ఎన్నికల సంఘం సెప్టెంబర్ తొమ్మిదో తేదీని పోలింగ్ రోజుగా ప్రకటించింది.ఆగస్టు ఇరవై ఒక్కవ తేదీ వరకు నామినేషన్లు, ఇరవై రెండవ తేదీన పరిశీలన,ఇరవై ఐదవ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉండగా,పోలింగ్ జరిగిన రోజే లెక్కింపు పూర్తయ్యేలా ఏర్పాట్లు జరిగాయి.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులం దరూనామినేటెడ్ సభ్యులు సహా గోప్యంగా సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతిలో ఓటు వేయనున్నారు.ఓటు వేసే సభ్యుల సంఖ్య,చెల్లుబాటు అయ్యే ఓట్ల ఆధారంగా ఎన్డీయే వ్యూహం స్పష్టంగానే కనిపిస్తోంది.దక్షిణాదిలో తమ బలం పెంచుకోవాలనే ఉద్దేశంతో తమిళనాడుకు చెందిన అనుభవజ్ఞుడైన నాయకుడిని పోటీలో దించారు.రాధాకృష్ణన్ రాజకీయ జీవితంలో ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉన్నా, ఆయనను 'సన్ ఆఫ్ ది సాయిల్'గా ప్రదర్శించడం ద్వారా తమిళనాడులో ప్రాంతీయ గర్వాన్ని రేకెత్తించాలన్నది ఎన్డీయే లెక్క.ఇలాంటి అభ్యర్థి కారణంగా ప్రతిపక్ష శిబిరంలోని ముఖ్యంగా డీఎంకే వంటి పార్టీలు చిక్కులో పడే అవకాశం ఉన్నదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.మరోవైపు ఇండియా కూటమి వ్యూహం వెనక లోతైన ఆలోచన ఉంది.రాజకీయ నాయకుని కంటే రాజ్యాంగ విలువల పట్ల కట్టుబాటు ఉన్న న్యాయమూర్తిని పోటీలో నిలబెట్టడం ద్వారా ఒక సందేశం ఇవ్వాలన్నది వారి లక్ష్యం. తెలంగాణలో జన్మించిన బి.సుదర్శన్ రెడ్డి న్యాయవాదిగా ప్రారంభమై సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా చేరిన మార్గం, న్యాయపరమైన చరిత్రలో సల్వా జుడుం కేసులో ఆయన ఇచ్చిన తీర్పు,పౌరులను ఆయుధీకరించడం ప్రజాస్వామ్యానికి హానికరం అన్న కఠిన వ్యాఖ్య ఇవన్నీ ఆయన ప్రజాహిత పరుడనేది రుజువు చేశాయి. గోవా తొలి లోకాయుక్తగా కూడా ఆయన స్పష్టమైన పరిపాలనా ధోరణిని చూపించారు.ఇలాంటి వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ముందుకు తేవడం ద్వారా ప్రతిపక్షం దక్షిణాదిలో తెలంగాణ బలం, దేశవ్యాప్తంగా ప్రగతిశీల ధోరణి రెండింటినీ సమన్వయం చేసింది.ఈ నేపథ్యంలో పోటీ గణాంకాలు పాలకపక్షానికే అనుకూలంగా కనిపిస్తున్నా,ప్రతిపక్షం పెట్టిన అభ్యర్థి వ్యక్తిత్వం, ఆయన ప్రతినిధిత్వం చర్చను కొత్త దిశలోకి నడిపిస్తోంది. లోక్‌సభలో బీజేపీ ఆధిపత్యం,రాజ్యసభలోనూ సహజమైన బలం,నామినేటెడ్ సభ్యుల ఓట్లుఇవన్నీ ఎన్డీయేకు సంఖ్యాత్మక ఆధిక్యాన్ని అందిస్తున్నాయి.అయితే విపక్షం ఆశించేది క్రాస్‌వోటింగ్, గైర్హాజరు,లేదా ప్రాంతీయ పార్టీల ఇష్యూ-బేస్డ్ నిర్ణయాలు మార్పు తేవడం. ఇప్పటికే ఎన్డీయేకు మద్దతు లభిస్తుందనే సంకేతాలు ఉన్నా, సుదర్శన్ రెడ్డి వంటి అభ్యర్థి దేశవ్యాప్తంగా ఒక కొత్త చర్చకు దారి తీస్తున్నారు. సెప్టెంబర్ తొమ్మిదో తేదీన ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పార్లమెంట్ హౌస్‌లో జరిగే పోలింగ్ అనంతరం అదే రోజు ఫలితాలు వెలువడతాయి. ఓటింగ్ పద్ధతి ప్రకారం అభ్యర్థుల ప్రాధాన్యతను గుర్తించి వరుసగా గుర్తు పెట్టాలి. రెండు ప్రధాన అభ్యర్థులే ఉన్నందున మొదటి ప్రాధాన్యత ఓట్లే నిర్ణయాత్మకం అయ్యే అవకాశం ఉంది. ఫలితాలు వెలువడిన వెంటనే కొత్త ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేసి రాజ్యసభ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారు. మొత్తంగా చూస్తే, ఈ ఎన్నిక సంఖ్యల లెక్కల ప్రకారం ఎన్డీయే ఆధిపత్యం సుస్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, ఇండియా బ్లాక్ ముందుకు తేవడం ద్వారా సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం రాజకీయాన్ని మించి రాజ్యాంగ విలువలపై, సంక్షేమ%-%ప్రగతిశీల భావజాలాలపై, దక్షిణాది ప్రతినిధిత్వంపై ఒక చర్చను మళ్లీ ప్రేరేపిస్తోంది. ఈ పోటీ చివరికి ఎవరు గెలిచినా, దేశ రాజకీయ చరిత్రలో భావజాలాల మధ్య ఉన్న భిన్నతను స్పష్టంగా గుర్తుచేసే ఘట్టంగా నిలిచిపోనుంది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 19 :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి విడుదల, భారీ వర్షాలు కురువడంతో గోదావరి నది పరివాహక ప్రాంతమైన వాల్గొండ గ్రామంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో శశి కుమార్, ఎంపీవో జగదీష్, పరిశీలించి ఇంటిలోకి నీరు వచ్చే గ్రామస్తులకు పలు సూచలిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ముంపు బాధితులను ఉంచేందుకు స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోని గదులను పరిశీలించి, మౌళిక వసతులు ఏర్పాటు చెయ్యాలని సిబ్బందికి సూచించారు. అలాగే గోదావరి నదిస్నానానికి వచ్చే భక్తులు, చేపలు, గోర్లు, బర్లు కాపర్లు గోదావరిలోనికి వెళ్లవద్దని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్,పంచాయతీ కార్యదర్శి వసంత్, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## నేడు గోదావరి ప్రాంతాలను పర్యవేక్షించునున్న మంత్రి అడ్లూరి

**చురకలు, విలేఖరి,వెల్గటూర్,ఆగస్ట్ 19 :** జగిత్యాల జిల్లా ధర్మపురి లో బుధవారం ఉదయం 6.30 గం, కు, అలాగే వెల్గటూర్ మండలం కోటిలింగాలలో ఉదయం 7.గం, కు గోదావరినది ఉధృతిని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పర్యవేక్షించనున్నట్లు మంత్రి కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.ఎగువన కురుస్తు న్న భారీ వర్షాలు, ప్రాజెక్ట్ ల గేట్లు ఎత్తడం వల్ల గోదావరికి భారీ వరద చేరి ఉధృతిపెరిగినందున మంత్రి సంబంధితఅధికారులతో సమీక్షించి తగుసూచనలుచేయ నున్నట్లు తెలిసింది.

## తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 19 :** ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మామిడాల శంకరయ్య,శుక్రవారం గుండెపోటుతో మరణించారు. అదిలాబాద్ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వెళ్లిన మామిడాల శంకరయ్య మాట్లాడుతుండగానే హఠాత్తుగా గుండె నొప్పి వచ్చి ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. ఆదిలాబాద్ రిమ్స్ కు వైద్య చికిత్సల నిమిత్తం తరలించే లోపే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఆయన అంత్యక్రియలు మంగళవారం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంఘనభట్ల దినేష్,సౌళ్ల భీమయ్య, సింగిల్ విండో ఛైర్మన్ సాయిని సత్యనారాయణ, నీటి సంఘం ఛైర్మన్ వావిలాల ప్రకాష్‌తో పాటు పలువురు నాయకులు శంకరయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు.

## తప్పిన ప్రమాదం...వర్షానికి కూలిన ఇల్లు



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 19 :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేటలో దాసరి వెంకు అనే మహిళా ఇల్లు కూలీ పోయింది.రత్నాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోని స్లాబ్ సీలింగ్ ఊడి పోయింది.వర్షం కురుస్తుండడంతో అంగన్వాడీ లోని విద్యార్థులు లేకపోవడం వల్ల ప్రమాదం తప్పింది.కాగా శిథిలావస్తలో ఉన్న ఇండ్లలోని ప్రజలు అప్రమత్తం గా ఉండాలని తహసీల్దార్ రమేష్, ఎంపిడివో శశి కుమార్ పరిశీలించి, పలు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి యజమానులకు పలు సూచనలిస్తున్నారు.

## ఇబ్రహీంపట్నంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీ వద్ద ఉన్న కళ్యాణ మండపం లో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండల ఫోటోగ్రాఫర్లు నిర్వహించుకున్నారు. ఫోటోగ్రఫీ వ్యవస్థాపకులు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు స్వీట్లు పంచుకొని ఒకరికొకరు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు క్యాతం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు పసునూరి సురేందర్, ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి మురళి, కోశాధికారి రాఘవేంద్ర, సభ్యులు రెడ్డవేన అజయ్, ఇస్సపెల్లి నరేష్, శ్రీకాంత్, అక్షయ్, మట్టెల రాజు, దాసరి ప్రకాష్, మహేష్, సల్వాల రాజేష్, క్యాతం వంశీ, మనోజ్, ప్రదీప్ ,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై నిరసన తెలిపిన ఎంపీ వంశీకృష్ణకు అభినందనలు

**-జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి**



**చురకలు విలేకరి జగిత్యాల ఆగష్టు (19) :** తెలంగాణకు న్యాయంగా కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లించడంతో రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిరసన తెలుపడాన్ని రైతులతో పాటు జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అభినందించారు.మంగళవారం కిషన్ రెడ్డి జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమంటూ పార్లమెంట్ లో వాయిదా తీర్మానం ఇవ్వడమే కాకుండా పార్లమెంట్ ముందు ఎంపీ వంశీకృష్ణ నిరసన తెలుపడం రైతాంగం పట్ల అయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగినంత యూరియాను అందించాలని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని రైతుల కోసం పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వాన్ని నీలదీసిన ఎంపీ వంశీకృష్ణ ను రైతులు అభినందిస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు.యువకుడైనా ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## విగ్రహాల తరలింపులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**-టిజిఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 19 :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విగ్రహాల తరలింపులో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టిజిఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వినాయకచవితి సందర్భంగా విగ్రహాల తయారీ కేంద్రాల నుండి మండపాలకు విగ్రహాలను తరలిస్తున్న క్రమంలో ఇటీవలే పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విగ్రహాలను తరలించాలన్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖ పలు ప్రాంతాల్లో తక్కువ ఎత్తులో ఉన్న తీగల సమస్యలను పరిష్కారించిందని, ఏమైనా సమస్యలుంటే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకరావాలని, టోల్ ఫ్రీ 1912 నంబర్కు సమాచారం అందించాలని కోరారు. విగ్రహాల రవాణాకు అడ్డంకి మారుతున్న ఇంటర్నెట్, కేబుల్ వైర్లను తొలగించాలని ఆపరేటర్లను కోరారు.

# "దుద్దిళ్ల" పాలనలోనే నియోజకవర్గం అభివృద్ధి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 19 :** మంథని నియోజక వర్గం దుద్దిల్ల పాలనలోనే అభివృద్ధి చెందిందని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయిూద్ అన్వర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు రెబల్, మల్యాల తిరుపతి అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...కమాన్ పూర్ మండలంలో శ్రీపాదరావు మరియు శ్రీధర్ బాబు హయాంలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని అలాగే గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చెందాలేదని అన్నారు. పుట్ట మధు కమాన్ పూర్ జెడ్పిటిసి గా గెల్పొంది జడ్పీ చైర్మన్గా మారి ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. శ్రీధర్ బాబు ఐటీ మంత్రిగా ఉండి ఎందరో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని మంథనిలో ఐటీ టవర్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని స్పష్టం చేశారు. శ్రీధర్ బాబు శ్రీపాదన చేసిన అభివృద్ధి బిజెపి నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బిజెపి నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నిరాహార దీక్ష గ్రామ చేపట్టారని పేర్కొన్నారు. ఇటీవల శ్రీపాద విగ్రహం నుండి పెంచికలపేట వరకు డబ్బులు రోడ్డు నాలుకోట్లు మంజూరయ్యాయని వర్షాల వల్ల జాతకం జరుగుతుందని పేర్కొన్నారు. నూతనంగా మండల తహసిల్ కార్యాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందని అది త్వరలోనే ప్రారంభమవుతుందని అన్నారు. గతంలో చూస్తే అభివృద్ధి పనులు ఎన్నో చేసిన ఘనత శ్రీధర్ బాబుకి దక్కిందని అన్నారు. కమాన్ పూర్ మండలాన్ని మూడు ముక్కలుగా చేసిన ఘనత బి ఆర్ ఎస్ నాయకులకి దక్కిందని ఆ సమయంలో బిజెపి నాయకులు నోరు సైతం మెదపలేదని టిఆర్ఎస్ బిజెపి కుమ్మక్కయ్యారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు మానుకొని అభివృద్ధి పై ఫోకస్ పెట్టాలని అన్నారు.సయ్యద్ అన్వర్,రెబల్ రాజ్ కుమార్,మల్యాల తిరుపతి ఏఎంసీ డైరెక్టర్స్ అబ్దుల్ రఫీక్, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి,కాంగ్రెస్ నాయకులు ,కిషన్ రెడ్డి,మల్యాల మహేష్,నాగునూరి నర్సయ్య,బోనాల సత్యం,చాట్ల గట్టయ్య,చాట్ల రాజమల్లు,గఫర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు తెలియజేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే తమ తమ తల్లిదండ్రులకు తెలియ జేయాలి అని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు.మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో గోదావరిఖని, మార్కండేయ కాలనీ లోని నారాయణ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగినది.అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన,ప్రవర్తించిన తల్లిదండ్రు లకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగు తుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడ కుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతు న్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్ల యితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక,స్నేహలత సురేష్ మరియు,హెడ్ మాస్టర్ రజిని మరియు ఏవో.శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు అకాడమిక్ డీన్ మరియు ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వానదేవుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతి ఏటా కరుణిస్తుండు

**-నిండుకుండలా మారిన ఎగువ మానేరులో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు**

**-కేటీఆర్ అసమర్థతవల్లే నైన్త్ ప్యాకేజీ పనులు ఆగిపోయినయి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 19 :** వానదేవుడు కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఏటా కరుణిస్తుండని దీంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు చెరువులు కుంటలన్నీ నిండుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు ప్రాజెక్టు ఇటీవల కురిసిన వరద నీటికి నిండిపోయి మత్తడి దూకుతుండడంతో ఆ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ నాయ కులు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగమ్మకు తల్లికి పసుపు కుంకుమ పూలు సమర్పించుకొని టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హామీద్ మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అసమర్థతవల్లే నైన్త్ ప్యాకేజీ పనులు ఆగిపోయి ఈ ప్రాంత రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ వొలక బోసి అన్యాయం చేశాడని ఆయన ఆరోపించారు.రాష్ట్ర భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో నైన్త్ ప్యాకేజీ పనులను పూర్తిచేసి ఈ ప్రాంత రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేసి రైతులకు అండగా నిలుస్తామన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎగువ మానేరు ప్రాజెక్టు నిండడం వల్ల గంభీరావుపేట ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట మండలాల ఆయకట్టు రైతులతో పాటు తాము కూడా సంతోషపడుతున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాల ను పక్షపాతం లేకుండా సబండవర్గాల ప్రజలకు బిజెపి బిఆర్ఎస్ పార్టీల కార్యకర్తలకు కూడా వర్తింపజేస్తున్నామని ఆయన గుర్తు చేశారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ వర్షం పడడం కొంత లేట్ అయితే దానికి కారణం రేవంత్ రెడ్డే అంటూ బిజెపి బీఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలను వానదేవుడు కరుణించి వారి నోళ్లను ముయించాడని ఆయన అన్నారు.యూరియా కొరతకు కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడం బిఆర్ఎస్ పార్టీకి అలవాటైపోయిందని రైతులను ప్రతి విషయంలో రాజకీయం చేస్తున్నారని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రాజెక్టును సందర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, కోమీరిశెట్టి తిరుపతి పటేల్,ఏఎంసి ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ రవీందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి,మెండే శ్రీనివాస యాదవ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్,మానేరును సందర్శించారు.

# రైతులకు సబ్సిడీపై పరికరాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** కమాన్‌పూర్ మండలంలోని ఎస్సీ ఎస్టీ మహిళ సన్న కారు చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీపై వివిధ పరికరాలను ప్రభుత్వ పరంగా అందజేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025లో భాగంగా సన్న చిన్న కారు,ఎస్సి,ఎస్టీ,మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.కమాన్ పూర్ మండలానికి గాను బ్యాటరీ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం - 61, అందులో జనరల్ కేటగిరి లో - (50) ఎస్సీ కేటగిరిలో -10,ఎస్ టి కేటగిరీలో - 1,మరియు పవర్ ఆపరేటర్ స్పేయర్స్ మొత్తం -(15) జనరల్ కేటగిరి -13,ఎస్సీ కేటగిరి - 2,రోటోవేటర్స్ మొత్తం - (5) జనరల్ కేటగిరి - 4, ఎస్సీ కేటగిరి - 1,సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1 ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి) మొత్తం- (5) జనరల్ కేటగిరి -3, ఎస్సీ కేటగిరి-2, బ్రష్ కట్టర్ మొత్తం (1) జనరల్ కేటగిరి - 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (1), స్ట్రా బెలర్ (1)వీటికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత రైతు వేదికలో ఈనెల 28 లోపల దరఖాస్తులను ఇవ్వగలరు. అందజేయాలని కోరారు.కావల్సిన పత్రాలు:-1. అప్లికేషన్ ఫారం 2. 2 పాస్ సైజ్ ఫోటోలు3.పట్టాదారు పాసుపుస్తకం 4. ఆధార్ కార్డు 5. ట్రాక్టర్ సంబంధిత యాత్రలకు ఆర్ సి బుక్ జీరాక్స్6. సన్న,చిన్న కారు రైతుల కేటగిరీలో దరఖాస్తు చేసుకునే రైతు సోదరులు ఫ్యామిలీ టోటల్ ల్యాండ్ హెూల్డింగ్ సర్టిఫికెట్ జత చేసి ఏ ఈ ఓ లకు అందజేయాలని రామకృష్ణ కోరారు.

# కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేదే ఫోటోగ్రఫీ

**-ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు**



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 19 :** వీణవంక మండల ఫోటోగ్రాఫర్ ,వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు సంగే మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఫ్రోగ్రఫీ పితామహుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎఎస్ఐ వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు.కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది. నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియో అని అన్నారు.ఈ కార్యక్రమంలోసీనియర్ ఫోటో గ్రాఫర్ మోహన్,మాజీ ఉపాధ్యక్షులు కంకల రమేష్, ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, కార్యదర్శి గాజుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు దేవరాజ్ సభ్యులు, శ్రీనివాస్, సంతోష,శ్యామ్,దయ,నాని, సాయికుమార్,కిరణ్,శ్రావణ్, సునీల్ ,సందీప్,పవన్, సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియాలో డాక్టర్ పట్టా అందుకున్న బండలింగంపల్లి వాసి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 19 :** తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డ,చారిత్రాత్మక ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా "సోషియాలజీ" విభాగనందు డాక్టరేట్ పట్టాను ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామానికి చెందిన విద్యా కుసు మాలు,మేధావి, విద్యార్థి నాయకులు డా.కొత్తపల్లి బాలరాజ్ అందుకున్నారు.ఈ సందర్భంగా కొత్తపల్లి బాలరాజును బండలింగంపల్లి గ్రామస్తులు పలువురు అభినందించారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్

**-పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పిల్లి శేఖర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎం.ఎల్.సి, మాజీ జెడ్.పి. చైర్మన్,అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అని పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పిల్లిశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని శ్రీ ఆదివార స్వామి ఆలయ ప్రాంగణం లో జ్ఞానేశ్వర్- 71వ జన్మ దినోత్సవ వేడుకలు నిర్వహించి పూజలు నిర్వహించి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ముదిరాజ్‌లకు దారి చూపిన మహోనీ యుడని ముదిరాజుల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి జ్ఞానేశ్వర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సభ నాయకులు బర్ల సదానందం,మూల సరోజన,పిడుగు నర్సయ్య, పిడుగు బీమాలింగం,కొలిపాక రాజయ్య, అనవేనలక్ష్మీరాజం, పోల్దాసరి సాయి కుమార్,పిడుగు శేఖరయ్య, గుండా నర్సయ్య,కొలిపాక శంకర్, మబ్బు శంకర్,పిట్టల తిరుపతి, పెయ్యాల తిరుపతి, నేరేటి గట్టయ్య, పెయ్యాల కానుకయ్య, వేల్పుల రమేష్, పెయ్యాల ఓదెలు,తీగల సంపత్, బలవేణి మల్లయ్య, లింగయ్య, వెంకటి, రాకేష్,పిడుగు స్వామి,రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కురుస్తున్న వర్షాలు...నిండుకుండలా చెరువులు కుంటలు





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** గత మూడు రోజులుగా కమాన్ పూర్ మండలంలో ఎడతెరిపి లేకుండా ముసురు కురుస్తుండటంతో కుంటలు చెరువులు జలకలతో కలకలాడుతున్నాయి. గుండారం రిజర్వాయర్ పూర్తి మట్టం కావడంతో మత్తడి పైనుండి జాలు వారుతోంది. గత వారం రోజుల క్రితం వరకు రిజర్వాయర్లో నామమాత్రంగా నీరు ఉండడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్ లోకి శ్రీరామ్ సాగర్ డి 83 ద్వారా మరియు గుట్టపై గౌరీ గుండం ద్వారా భారీగా నీరు చేరడంతో గుండారం రిజర్వాయర్ పూర్తి నీటిమట్టం 12 అడుగులకు చేరింది. దీంతో రైతన్నల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. నాట్లు పూర్తయిన నామమాత్రంగా నీరు రిజర్వాయర్ లో ఉండడంతో రిజర్వాయర్ కింది కమాన్ పూర్ గుండారం రాజాపూర్ రైతులకు వరప్రదాయని గుండారం రిజర్వాయర్ మాత్రమే. దీంతోపాటు రైట్ సైడ్ ఆఫ్ బ్యాంక్ ద్వారా రామగిరి ముత్తారం మంథని మండలాలకు సైతం ఈ రిజర్వాయర్ ద్వారా నీరు చేరుతోంది. వర్షాలు కురుస్తుండడంతో గ్రామాలన్ని బుర్దమయంగా మారాయి. వాగులు పొంగిపొర్లుతున్నాయి. గుండారం కమాన్ పూర్ జూలపల్లి రొంపి కుంట పేరా పల్లి చెరువులు జలకలతో నిండుకుండలా కనిపిస్తున్నాయి.

**భారీ వర్షాలతో జాగ్రత్తగా ఉండాలి.**

**తహసిల్దార్ వాసంతి.**

కురుస్తున్న వర్షాలతో కమాన్ పూర్ మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని తహసిల్దార్ ముస్త్యాల వాసంతి కోరారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్ళరాదని విద్యుత్ స్తంభాలను ముట్ట రాదని అలాగే వాగులు దాటవద్దని అన్నారు. పాత ఇండ్లల్లో ఉంటే ప్రమాదాలు జరుగుతాయని వెంటనే సురక్షిత ప్రదేశాల్లో గల బంధువుల ఇండ్లలో ఉండాలని పేర్కొన్నారు.

# సకాలంలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

**-ము.కా.స రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు మల్ల రామస్వామి జిల్లా సభ్యత్వ నమోదును పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాధ్యునిగా, అమెరిశెట్టి రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాధ్యునిగా, మచ్చకుర్తి చంద్రమౌళి పటేల్ పెద్దపల్లి నియోజకవర్గం బాధ్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరావు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. సమావేశములో ఆకుల కిరణ్ పటేల్, బందారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు, దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, పున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను, నూతనంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన నాయకులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ రైతులకు సరిపోయేంత యూరియా ఇవ్వండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** తెలంగాణ రైతాంగానికి వెంటనే సరిపోయేంత యూరియా ఇవ్వాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రి స్థాయి పార్లమెంటరీ ఫెర్టిలైజర్స్ కమిటీ చైర్మన్ క్రిటి ఆజాద్ ను కోరారు. మంగళవారం న్యూఢిల్లీలో వంశీకృష్ణ తో పాటు మల్లు రవి శ్యామల కిరణ్ అనిల్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం యూరియా కొర తా వాళ్ళ తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన తమ హక్కు అయిన యూరియా వాటాను కేంద్రం ఇంకా పూర్తిగా అందించలేదని వంశీకృష్ణ ఆరోపించారు. రైతుల కోసం కేంద్రం తక్షణమే చర్యలు తీసుకొని కేటాయించిన యూరియాను వెంటనే తెలంగాణకు పంపించాలి అని చైర్మన్ కు తెలియజేశారు.

# డీ.జేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-సి ఐ బి.శ్రీనివాస్ గౌడ్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 19 :** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని డి.జే యజమానులతో సి.ఐ శ్రీనివాస్ గౌడ్, యస్ ఐ రాహుల్ రెడ్డి సమావేశం నిర్వహించి డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ.....నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జేల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట మండల పరిధి.

# పిఆర్‌టియు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 19 :** కమాన్ పూర్ పిఆర్టియు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ సిపిఎస్ రద్దుచేయాలని ఓ పి ఎఫ్ పునరుద్ధరించాలని కోరుతూ మండల కేంద్రంలో పోస్టర్ను ఆవిష్కరించారు. పిఆర్టీ యు తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 రోజు హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన పి ఆర్ టి యు టీఎస్ మహా ధర్నా లో ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ కమాన్‌పూర్ మండల అధ్యక్షులు గసిగంటి రమేష్ ప్రధాన కార్యదర్శి వెంగళం సత్యనారా యణ,మెరుగు రాజమౌళి,నాంపల్లి రాజ్కుమార్ మరియు రాష్ట్ర,జిల్లా, మండల బాధ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో ఫోటోగ్రఫీ దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 19 :** 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమాన్పూర్ మండల్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకారం అనంతరం దాగురే చిత్రానికి పూల మాల వేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమాన్ పూర్ మండల్ ఫోటో & వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని మంగళవారం మంగళవారం స్థానిక ఆదివరాహ స్వామి దేవాలయంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది .,అనంతరం కెమెరా సృష్టి కర్త దాగురె చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, మండల అధ్యక్షులు కొండి అనిల్ కుమార్ ,ఉపాధ్యక్షులు బర్ల సది,ప్రధాన కార్యదర్శి దబ్బెట సంతోష్ , కోశాధికారి జంగిలి పోచాలు , మాజీ అధ్యక్షులు వడ్లకొండ తిరుపతి, సందవేణి నాగరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పోల్దాసరి రమేష్, మాజీ కోశాధికారి కొత్తపల్లి సతీష్, గోస్కుల కుమార్,ముత్యం సతీష్,నారాయణ, కుమార్,అనీల్, చింటూ,కుమార్,సాయి,అభి, సుధాకర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇసుక రవాణాను ఎవరైనా అడ్డుకుంటే వారిపై చర్యలు

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్టు 19 :** మెట్పల్లి మండలం, ఆత్మకూర్ గ్రామంలో ఈరోజు గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సభకు మెట్‌పల్లి ఎం.ఆర్.ఓ.,ఆర్.ఐ.శ్రీ.వి. అనిల్ కుమార్ సి.ఐ.మెట్పల్లి మరియు శ్రీ.పి.కిరణ్ కుమార్, ఎస్.ఐ. మెట్పల్లి హాజరయ్యారు.

**ఇసుక రవాణాపై అవగాహన**

జగిత్యాల జిల్లా కలెక్టర్ అనుమతి తో కథలాపూర్ మండలంలో నిర్మిస్తున్న సూరమ్మ ప్రాజెక్టు కోసం ఆత్మకూర్ గ్రామ వాగు నుండి ఇసుకను తరలించడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వ అనుమతి ఉన్న ఇసుక రవాణాను ఎవరైనా అడ్డుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు



అధికారులు ఈ గ్రామసభ ద్వార వివరించారు. అలాగే ఈ మద్య మెట్పల్లి మార్కెట్ యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదం గురించి ఆత్మకూర్ గ్రామం నుండి ఇసుక తరలిస్తుండగా అడ్డుకు న్నందుకు గ్రామానికి చెందినా కొంత మంది వ్యక్తులపై అక్రమంగా కేసు నమోదు చేసినారు అని ఆరోపణ లు వస్తున్న క్రమంలో, ఈ గ్రామా సభ ద్వార అధికారులు గ్రామా ప్రజలకి ఇసుక ట్రాక్టర్ లని అడ్డుకున్నదుకు కాకుండా, అదే గ్రామానికి చెందినా ఒక వ్యక్తిని కొంత మంది కులం పేరు తో దుషించినందుకు గాను మాత్రమే కేసు నమోదు చేసినట్టు ప్రజలకి వస్తావా విషయం తెలియజేసి, గ్రామా ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని, అలాగే ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని కోరారు.

**కుల దూషణ ఘటనపై కేసు నమోదు**

అలాగే, తేదీ 17.08.2025న ఆత్మకూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తిని కులం పేరుతో దూషించిన విషయంపై నిందితులపై కేసు నమోదు చేయబడింది. ఈ కేసును మెట్‌పల్లి డి.ఎస్.పి. దర్యాప్తు చేస్తున్నారు మరియు ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉన్నది, నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ. పి. కిరణ్ కుమార్ తెలిపారు.

## జగిత్యాల జిల్లా వాసికి డాక్టరేట్



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 19 :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన గుండి శ్రీనివాస్ శర్మ మంగళవారం హైద్రాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటి ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. గుండి శ్రీనివాస్ శర్మ నృసింహ పురాణము ఏక మధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్ పట్టాను పొందారు. ఈ సందర్భంగా ఆయనను టివి. సూర్యం, టి.వి. సత్యం, హన్మాండ్ల జయశ్రీ రఘు, బాల్య మిత్రులు తదితరులు అభినందించారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 19 :** ఉమ్మడి వెల్గటూర్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు నరేంద్ర, రాజేష్, కిరణ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండారి సహదేవ్,ప్రధాన కార్యదర్శి సత్యం, కోశాధికారి మధుసూదన్రెడ్డి, ఉపాధ్యక్షులుఉదయ్,ప్రచార కార్యదర్శి సాగర్, సలహాదారు సీతారాములు, అజయ్, మాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి,కోరుట్ల,ఆగస్టు 19 :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోరుట్ల పట్టణానికి చెందిన 75 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు రూ.75 లక్షల8వేల 700 విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 19 :** వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ ఫోటోగ్రఫీ డే ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్బంగా ప్రముఖ కళాంజలి స్టూడియో గుండ



రాకేష్ ను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెల్ముల శ్రీనివాస్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జైపాలరెడ్డి ,కోశాధికారి చంద్రశేఖర్ ,ఇల్లెందుల శ్రీనివాస్ , దొంతుల అంజనేయులు,ముత్యం రమేష్, ఇల్లెందుల కిషన్,కొండస్వామి, అల్రౌండ్ గంగాధర్ ,సత్యనారాయణ, లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 19 :** కొడిమ్యాల మండలంలోని పూడురు, తిర్మలాపూర్ రైతువేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ఏవో పి.జ్యోతి ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పాత మామిడి తోటల పునరుజ్జీవం, వాతావరణ బులిటెన్, డిజిటల్ వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ అవగాహన కల్పించారు. రైతు వెల్ముల రామిరెడ్డి మామిడితోటల పునరుజ్జీవంపై పలు విషయాలను శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వి.భాస్కర్, జిల్లా ఉద్యానవన అధికారి శ్యామ్ ప్రసాద్, మండల ఉద్యానవన అధికారి స్వామి, ఏఈవో గ్రీష్మ, హెచ్ఐవో అనిల్, రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి టిఎల్ఎం మేళా



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 19 :** ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాల ల టి ఎల్ ఎం మేళాను ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. 168 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ లను ఉపాధ్యాయులు ప్రదర్శించారు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మపురి ఎంపిడిఓ పత్తి రవీందర్, మండల విద్యాధికారి సీతా లక్ష్మీ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యాస్యన సామగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుందన్నారు. వంద యాభై కి పైగా టీఎల్ఎం తో ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయం అని, అనంతరం ఉపాధ్యాయుల ప్రదర్శనలలో ప్రతిభ చాటిన పది మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, మధుకర్ రెడ్డి,సి ఆర్పిలు సత్యనారాయణ, శ్రీనివాస్, రాజ్ కుమార్ ,లక్ష్మీ,శోభ, మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బహుజనుల వ్యాపారాలను రక్షించుకుందాం



**చురకలు విలేకరి, జగిత్యాల,ఆగస్టు 19 :** తెలంగాణ బహుజనుల వ్యాపారాలను రక్షించుకుందామని మాదిక జెఎసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మెడపట్ల దుబ్బయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బహుజనులు. ఆర్య వైశ్యులు చేస్తున్న వ్యాపారాలకు గండికొట్టి నాణ్యత లేని వస్తువులు అమ్ముతూ తెలంగాణ సంపదను ఇతర రాష్ట్రాలకు తరలించకపోతున్న మర్వాడి, రాజస్థాన్ వ్యాపారులు గోబ్యాగ్ నినాదంతో ఈనెల 20న హైద్రాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్లబ్లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, పలు సంఘాల నాయకులు హజరవుతారన్నారు. తెలంగాణ అభివృద్ధి కొరే మేధావులు, ఉద్యమ నాయకులు, వ్యాపారులు ఈ సమావేశానికి హజరై విజయవంతం చేయాలని కోరారు.

## గల్లంతైన వారి మృతదేహాలు లభ్యం

**-మరోకరి మృతదేహం కోసం గాలింపు ముమ్మరం**





**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 19 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్ కు చెందిన ముగ్గురు మహిళలు ఆదివారం మహారాష్ట్రకు వెళ్లి తిరుగు ప్రయాణం అవుతున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు వరద ప్రవాహానికి కొట్టుకపోయిన విషయం తెలిసిందే. సోమవారం గల్లంతైన వారి కుటుంబసభ్యులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని స్థానిక అధికార యంత్రాంగంతో కలిపి గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం వారు ప్రయాణించి కారు, గల్లంతైన షేక్ హసీనా, సమీనాల మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో మహిళ ఆఫీస్ మృతదేహం ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## ప్రచార రథాన్ని ప్రారంభించిన డిఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల , ఆగస్టు 19 :** జగిత్యాల పట్టణం లోని పురాణిపేటలో గల శ్రీలోక మాత పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ ప్రచార రథాన్ని మంగళవారం జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘుచందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ 63వ వార్షికోత్సవ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వహకులు గాజుల రాజేందర్, గాజోజి రాజగోపాల చారి,రాఘవచారి, జనగామ గంగాధర్, అయిలా చంద్రప్రకాష్, మునీదర్, వడ్లూరి హరికృష్ణ, సత్యజిత్, ప్రవీణ్, ఆలయ అర్చకులు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 19 :** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను రామగుండం ఎన్టీపీసీ ఎఫ్సీఐ అంతర్గాం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి అడ్వకేట్, రామగుండం ఎస్సై సంధ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో



కలిసి కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ సుధామల్ల రవి వారి సతీమణి శ్రీమతి మమత లను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అతిధులు అడ్వకేట్ ఎస్సైలను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నవీన్, ఉపాధ్యక్షులు సుందిళ్ల రాకేష్, ప్రధాన కార్యదర్శి కావలి నరేష్, కోశాధికారి బుర్ర వినయ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ దొబ్బెట రవి, ఆర్గనైజర్ సెక్రటరీ మామిడి సాయిచరణ్, ఆర్గనైజర్స్ కందుగుల కుమార్, జూలపల్లి శ్రీకాంత్, అసోసియేషన్ సలహాదారులు బండారి ప్రవీణ్ కుమార్, సుధా మల్ల రవి, హర్షణ పల్లి రాజు, కంది నాగరాజు మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కెడం శంకర్, మొదుం పల్లి రామస్వామి, గొల్లపల్లి రామలింగం, మాడిశెట్టి సంతోష్ కుమార్, కొత్తూరి రామస్వామి, ఆరుముల్ల కనకపాల్, ఆవుల విజయ్ పాల్, సామల శ్రీనివాస్, గ్రీన్ కుమార్, గుమ్ముల నవీన్ కుమార్, గోశిక శ్యామ్, ఎండి బాబా, బొమ్మ మహేష్, బాదావత్ వేణు నాయక్, మేహర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ సాబ్.. జర బస్ ఆపుండ్రి

**కాలేజీల వద్ద ఆగని బస్సులు మహాలక్ష్మి విద్యార్థినుల ఇక్కట్లు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ ఆగస్టు 19 :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలందరికీ.. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ఆర్టీసీ ఎక్స్ప్రెస్,ఆర్డినరీ బస్సుల్లో అందిస్తున్న విషయం తెలిసిందే.అయితే..కళాశాలల విద్యార్థినులు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు.గతంలో టికెట్ తీసుకుని ప్రయాణించినపుడు ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులు ఎస్సార్ యూనివర్సిటీ, సింగాపురం కిట్స్ వద్ద ఆపేవారు. దీంతో విద్యార్థినిలు ఎల్కతుర్తికి టికెట్ తీసుకుని ఎస్సార్ యూనివర్సిటీ వద్ద దిగేవారు. అలాగే కిట్స్ సింగాపురం లో చదువుతున్న విద్యార్థినిలు కేశవపట్నం కు టికెట్ తీసుకుని సింగాపురం వద్ద దిగేవారు. కానీ మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుండి బస్సులను ఎస్సార్ యూనివర్సిటీ వద్దకాని, కిట్స్, సింగాపురం వద్ద కానీ ఆపడం లేదు. దీంతో ఎస్సార్ విద్యార్థినిలు ఎల్కతుర్తిలో దిగి ఆటోలో ఎస్సార్ యూనివర్సిటీ వద్దకు అలాగే, కళాశాల ముగిసిన తర్వాత ఆటోలో మళ్ళీ ఎల్కతుర్తికి వచ్చి వెళ్లడం చేస్తున్నారు.అలాగే కిట్స్ సింగాపురం విద్యార్థినులు హుజురాబాద్ లో దిగి ఆటోలో సింగాపురం కు వెళుతున్నారు. దీంతో కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బస్సులు ఆపకుండా



ఎల్కతుర్తి, హుజురాబాద్ లో ఆపడంతో ఆటోల్లో కళాశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఇది విద్యార్థినులకు అదనపు భారంగా మారుతోంది. కళాశాల ముందు నుండి బస్సులు వెళుతున్నాయని, కళాశాల వద్ద రిక్వెస్ట్ స్టాప్ ఉన్నప్పటికీ ఆపడం లేదని విద్యార్థినులు ఆవేదన చేస్తున్నారు. ఆటోల్లో వెళుతున్నందున ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వారు వాపోతున్నారు. మహాలక్ష్మి పథకానికి ముందు బస్సు అపి ఇప్పుడు ఆపకపోవడంపై మహిళలు, విద్యార్థినులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఎస్సార్ యూనివర్సిటీ,కిట్స్,సింగాపురం వద్ద రెండు చోట్ల బస్సులు ఆపాలని, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని విద్యార్థినులు రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండి సజ్జనార్ ను కోతురున్నారు.

# రోళ్లవాగు ప్రాజెక్టుకు షెట్టర్లు బిగించాలి

**-షెట్టర్లు బిగించకపోవడంతో నీరు వృధా అవుతుంది**
**-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 19 :** రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లు బిగించాలని,90 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి అయిన షెట్టర్లు బిగించకపోవడంతో నీరు వృధా అవుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లోని సారంగాపూర్, బీర్పూర్, ధర్మపురి నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులను ప్రారంభించి 90 శాతం వరకు పనులను పూర్తి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోళ్ళవాగు ప్రాజెక్టుకు షెట్టర్లు బిగించకపోవడంతో నీరు వృధా అవుతందన్నారు. గతంలో ఈవిషయాన్ని శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, అయిన ప్రభుత్వం వర్షకాలం ప్రారంభం కాకముందు షెట్టర్లు బిగించకపోవడంతో ఇప్పటికి నీరు వృధా అవుతుందన్నారు. రైతులను ఆదుకునే విధంగా రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లను బిగించి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# ఫోటోలు చరిత్రను నిక్షిప్తం చేస్తాయి



**-ఫోటోగ్రాఫర్లు ప్రతిభను పెంచుకోవాలి**
**-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**
**-హుజురాబాద్‌లో ఫోటోగ్రఫీ డే**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 19 :** అనేక విషయాలను ఒక ఫోటో చెప్పగలుగుతుందని, మంచి ఫోటోలు హృదయాలను కదిలిస్తాయని, చరిత్రను లిఖిస్తాయని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక క్లబ్ లో గౌరవ అధ్యక్షుడు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జ్ఞాపకాలను గుర్తు చేసేదే ఫోటోగ్రఫీ అని, ఒక ఫోటో చరిత్రను నిక్షిప్తం చేస్తుందని అన్నారు. గతంలో సాంకేతిక పరిజ్ఞానం లేదని, పాతికేళ్ల క్రితం కెమెరా అంటే పెద్ద విషయమని, కానీ నేడు ఆధునిక డిజిటల్ కెమెరాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. కొనిక రీల్ ద్వారా గతంలో ఫోటోలు తీసేవారని, కానీ నేటి కాలంలో ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ తో ఫోటోలు తీస్తున్నారని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ.. ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీకి ప్రాధాన్యత మరింత పెరిగింది అన్నారు. ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. కేవలం ఫంక్షన్లకు, సమావేశాలకు, సభలకు సంబంధించిన ఫోటోలు కాకుండా.. సామాజిక స్పృహ కలిగించే ఫోటోలు, సామాజిక పరిస్థితులను ప్రతిబింబించే ఫోటోలు, ప్రకృతి రమణీయతను తెలిపే ఫోటోలు తీయాలని కోరారు. ఫోటోలను తీయడమే కాకుండా మంచి ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోవాలని, తద్వారా భవిష్యత్తు తరాలకు గుర్తుగా ఉంటాయని అన్నారు. ఫోటోగ్రాఫర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తలకొక్కుల ప్రసాద్ (మనీషా స్టూడియో), ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు, ఉపాధ్యక్షులు యాకుబ్ ఆలీ, కుమార్ సీనియర్ సభ్యులు రాజేందర్, శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, మురళి కమిటీ సభ్యులు రమేష్, రసూల్, అంజద్ ఖాన్, శ్రీధర్, శ్రీశైలం, రాజేష్, రాజు, ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు తెగిపోయిన మట్టి రోడ్డు

**-కామారెడ్డి సిద్దిపేట జిల్లా కేంద్రాలకు రాకపోకలు బంద్**



**చురకలు ప్రతినిధిఎల్లారెడ్డిపేట ఆగస్టు 19 :** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహాధారిలోని కామారెడ్డి సిద్దిపేట వెళ్లేందుకు మానేరు వాగు పై నిర్మించిన తాత్కాలిక మట్టిరోడ్డు తెగిపోయింది.దీంతో రాకపోకలు నిలిచిపోయాయి, గతంలో హై లెవెల్ వంతెన నిర్మించాలని వివిధ పార్టీలు నాయకులు కార్యకర్తలు ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు, మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ 10. 60 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, దానికిగాను ఉన్న రోడ్డును తీసివేశారు తాత్కాలికంగా , మట్టి రోడ్డు వేశారు, బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు పిల్లర్లు వేసి పనులు ప్రారంభించారు.పనులు నత్త నడక సాగడం ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ మానేరు నిండి పొంగి ప్రవహిస్తుండడంతో వాగులో తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోయింది, దీనితో కామారెడ్డి సిద్దిపేట జిల్లా, రహదారులు బంద్ అయ్యాయి, దీనితో వివిధ గ్రామాలకు వెళ్లాలంటే, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది, మరీ ముఖ్యంగా మండలంలో చదువుకునే పిల్లలకు చాలా ఇబ్బందికరంగా మారింది ఇప్పటికైనా హై లెవెల్ మంతెన నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు రాజకీయ నాయకులు కోరుతున్నారు.

# పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

**-హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య**
**-జర్నలిస్టు కాలనీలో హరితహారం**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 19 :** మొక్కలను పెంచడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని కెసి క్యాంపు జర్నలిస్టు కాలనీలో హరితహారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో 100 మొక్కలను కమిషనర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ... మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాలని, మొక్కలను నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత జరుగుతుందని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా



మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ.... పర్యావరణాన్ని కాపాడడానికి మున్సిపల్ చేస్తున్న అన్ని రకాల కార్యక్రమాలకు తమ మద్దతు, సహకారం ఉంటుందని అన్నారు. పచ్చదనం పెరగడంలో తమ వంతు పాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఎక్స్ ప్రెస్ క్లబ్ సెక్రటరీ కామని రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.